**SRI CHINTALAPATI VARA PRASADA MURTHY RAJU**
**GOVERNMENT DEGREE COLLEGE** GANAPAVARAM-534 198
ESTD. 1972 • AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY • ACCREDITED NAAC 'B'

# Press Note

గణపవరం
29-08-2024

## <u>జాతీయ క్రీడా దినోత్సవం-2024</u>

స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 29.08.2024 న జాతీయ క్రీడా  దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భారత హాకీ దిగ్గజం, మేజర్ ధ్యాన్ చంద్ గారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డా. పి. నిర్మల కుమారి గారు హాజరయ్యారు. తన ప్రసంగంలో, డా. పి. నిర్మల కుమారి గారు విద్యార్థుల జీవితంలో క్రీడల ప్రాముఖ్యతను విశదీకరించారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట సేపు క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవడం తో పాటు మానసిక ఆరోగ్యానికి ఇది ఎంతో సహాయపడుతుందని వివరించారు. క్రీడల్లో పాల్గొనడం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, పరీక్షలలో బాగా రాణించడానికి దోహదం చేస్తుందని ప్రిన్సిపాల్ గారు విద్యార్థులకు వివరించారు.

కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి ఎ. స్వాతి గారు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్, టేబుల్ టెన్నిస్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ వంటి ఆటల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు ప్రిన్సిపాల్ గారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొని క్రీడలను ప్రతిరోజు తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ప్రిన్సిపాల్ గారు ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి. మధురాజు గారు, IQAC కోఆర్డినేటర్ డా. Ch. చైతన్య గారు, ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్